కర్నూలు | నంద్యాల వార్త

21 ఫిబ్రవరి 2026 శనివారం పేజీలు 4

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పక్కాగా అమలు చేయాలి

: పరిహారం,ఉపాధి,ఇంటిస్థలం త్వరగా అందించాలి

: పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు

: ప్రతి నెల సివిల్ రైట్ డే నిర్వహణకు ఆదేశాలు

కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :
ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు కావాల్సిందిగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా లభ్యమయ్యే పరిహారం, ఉపాధి అవకాశాలు, ఇంటి స్థలం తదితర అర్హత కలిగిన ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ తదితరులపై అత్యాచారాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఘటనలు చోటుచేసుకుంటే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓలను ఆదేశించారు. 2013 నుండి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షిస్తూ, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి. రాధిక గత సమావేశంలో డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాలపై అధికారులు తీసుకున్న చర్యలను వివరించారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలి డివిఎంసి సమావేశం అనంతరం సఫాయి కర్మచారులతో

ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర రక్షణ పరికరాలను సమయానుకూలంగా అందించాలని మున్సిపల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి. రాధిక, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమిస్తే...చంపేస్తారా..!

- రైల్వే ట్రాక్ పై శవమై తేలిన ప్రేమికుడు
- అమ్మాయి బంధువులే చంపారంటున్న తల్లిదండ్రులు
- కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం చేసిందని ఆరోపన
- కర్నూలు నగరంలో ప్రేమ జంటపై పెద్దల దుర్మార్గం



వయసులో ఉన్న పిల్లలు ప్రేమించుకుంటే.. చంపేస్తారా.. ఇదేనా న్యాయం.. ఇదెక్కడి దుర్మార్గం అంటూ ఓ అబ్బాయి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతూ ప్రశ్నిస్తున్నారు. ఇన్ని చట్టాలు.. ఇంత అభివృద్ధి జరిగినా... ఇలాంటి ఆటవిక చర్యలు ఆగవా... అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. గతంలో తమ కళ్లెదుటే దారుణంగా కొట్టారు.. మళ్ళీ కర్నూలులో కనిపిస్తే చంపేస్తామంటూ.. వార్నింగ్ ఇచ్చారు.. ప్రేమ మోహంలో కర్నూలుకు వచ్చిన అబ్బాయిని చంపి రైల్వే ట్రాక్ పై పడవేశారంటూ రోదిస్తున్నారు. తమ బిడ్డను చంపిన వారికి కఠిన శిక్షలు వేసి.. న్యాయాన్ని బతికించాలని.. ఆతల్లిదండ్రులు ప్రాధేయ పడుతున్నారు. మరి ఆబడా బాబులను.. చట్టం శిక్షిస్తుందా.. లేక..

కర్నూలు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :
కర్నూలు నగర శివారులలోని సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హుస్సేన్ పీరా అనే అబ్బాయి గురువారం ఉదయం రైల్వే ట్రాక్ పై శవమై కనిపించాడు. మొదట రైల్వే పోలీసులు గుర్తుతెలియని శవంగా తేల్చి మీడియాకు వివరాల అందించారు. మీడియా కథనాలతో విషయం తల్లిదండ్రులకు తెలిసింది.
నంద్యాల జిల్లా వెలుగోడు మండలం మంచాలకట్ట గ్రామానికి చెందిన హుస్సేన్ వల్లి, రమీజాభి దంపతుల కుమారుడు హుస్సేన్ పీరా కర్నూలు నగర శివారులోని సాయి కృష్ణ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. అదే కళాశాలలోని ఒక అమ్మాయితో ప్రేమలో పడ్డట్టు తెలుస్తోందని హుస్సేన్ తల్లిదండ్రులు చెబుతున్నారు. గతంలో అమ్మాయి బంధువులు కళాశాలకువచ్చి కళాశాలలో విచారించి అబ్బాయిని వారి స్టైల్‌లో మందలించారు. అప్పుడే అబ్బాయి తల్లిదండ్రులు తమ కుమారుడుని కళాశాల నుంచి తీసుకెళ్తామని సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగారు. అయితే...

● వివరాలు 2లో

వాల్మీకుల ఆరాధ్య దైవం.. శ్రీ వాల్మీకి మహర్షి..!

- వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి
- హెబ్బటం గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

హొళగుంద, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త;
వాల్మీకుల ఆరాధ్య దైవం శ్రీ వాల్మీకి మహర్షి అని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హొళగుంద మండలంలోని హెబ్బటం గ్రామంలోని బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ మహర్షి ప్రారంభోత్సవం, గ్రామ ముఖ ద్వారం ప్రారంభోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారికి గ్రామంలోని వాల్మీకి నాయకులు, టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి వారు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాట్లాడుతూ

రాష్ట్రంలోని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకెళ్తోందన్నారు. ఆదికావ్యం, రామాయణం రచించిన మహిమాన్వితుడు వాల్మీకి మహర్షి అని వారు కొనియాడారు. ప్రతిఒక్కరూ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి హొళగుంద మండల కన్వీనర్ డాక్టర్ తిక్కయ్య, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ పంపాపతి, సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్లార్తి మల్లికార్జున, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు, హొళగుంద టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు గోవిందుగౌడ్, ఈరన్నగౌడ్, దిడ్డి వెంకటేష్, దిడ్డి నాగప్ప, టీడీపీ మైనార్టీ మండలాధ్యక్షులు మోయిన్, తిక్కస్వామి, రైస్‌మిల్ మురళి, బాగోడి రాము, హెబ్బటం గ్రామ నాయకులు గుబ్బల్లి లసుమయ్య, ఉప సర్పంచ్ సవారప్ప, మల్లికార్జున, ఎంఆర్ఎఫ్ టైర్స్ ఈశ్వర్, మాజీ సర్పంచ్ కురుమయ్య, శీనప్ప, హొళగుంద దిడ్డె నాగప్ప, జనసేన పార్టీ నాయకులు అశోక్, అరికెర వెంకటేష్, వాల్మీకి నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

8 కోట్లతో సుండిపెంట అబివృద్ధి పనులు

: ఎమ్మెల్యే బుడ్డా

శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త
ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చోరవ తీసుకోని సుండిపెంట అబివృద్ధికి రూ.5కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని శ్రీశైలం నియేజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంజూరు చేసిన నిధులు సరిపోవు అని మరియెక మారు ముఖ్యమంత్రిని కలసి మరో రూ.3 కోట్ల నిధులు మంజురు చేయించుకోవడం జరిగిందన్నారు. శుక్రవారంనాడు సుండిపెంట గ్రామంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులను ప్రత్యక్ష్యంగా తిరిగి పరిశీలించారు.జరుగుతున్న పనుల తీరుపై సంబందితశాఖ అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సుండిపెంట గ్రామం నిర్లక్ష్యానికి గురిఅయిన మాట వాస్తవం అన్నారు.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా చెసు్తన్న సుండిపెంట గ్రామంను కూడా అబివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.సుండిపెంట అబివృద్ధికి గ్రామంలో అందరు సహకరించడం జరుగుతుందని తెలిపారు.అదే విదంగా గ్రామాన్ని సుందరంగా చేయాలని ఉద్దేశం అని అన్నారు.నష్ట పొయిన వారికి ఎదోవిధంగా న్యాయం చేస్తామని చెప్పారు.మార్చి 15లోపు పనులన్నింటిని పూర్తి చేయాలని వేగం పనులు జరగాలని అదికారులందరికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు.అదే విధంగా జలజీవన్ క్రింద క్రొత్త సిస్టంను తీసుకోని మంచినీటి సమస్యను కూడా పరిస్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో మరింత అబివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండలం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డి, సురేస్, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలు పూర్తి చెయ్యని.. సిమెంట్ ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకుంటాం

: రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ శాసనసభలో మాట్లాడిన మంత్రి టీజీ భరత్

కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :
గడువు పూర్తయినా ఇంకా నిర్మాణాలు పూర్తి చేయని రాష్ట్రంలోని సిమెంట్ ఫ్యాక్టరీలపై తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శాసనసభలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఏ కంపెనీకి అయినా డీపీఆర్‌కు అనుగుణంగానే ప్రభుత్వం భూములు కేటాయించడం జరుగుతుంద

న్నారు. గడువులోపు తప్పకుండా పనులు పూర్తవ్వాలన్నారు. భూములు తీసుకొని ఏళ్లు గడిచినా ఇంకా నిర్మాణాలు పూర్తి చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇలాంటి అంశాలపై సమీక్షించినట్లు చెప్పారు. నిబంధనలు అతిక్రమించిన కంపెనీలకు నోటీసులు కూడా పంపినట్లు తెలిపారు. గురజాల నియోజకవర్గంలో సిమెంట్ కంపెనీలపై రివ్యూ చేసి తగిన విధంగా ముందుకెళ్తామన్నారు.

శ్రీశైలం కల్తి నెయ్యిపై.. సమగ్ర విచారణ జరపాలి

: చైర్మన్ రమేష్‌నాయుడు

వైసిపి ప్రభుత్వ హాయంలో శ్రీశైలదేవస్థానంకు కల్తి నెయ్యి సరఫరపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని శ్రీశైలందేవస్థానం దర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి.రమేష్ నాయుడు డిమాండు చేసారు.శుక్రవారంనాడు చైర్మన్ రమేష్‌నాయుడు విలేఖర్లతో మాట్లాడుతూ విజయడైరి నుండి తప్పించి రాజేష్ కార్పోరేషన్‌కి ఎలాంటి అనుభవం లేకపోయిన విష్ణు దగ్గర నుండి నెయ్యి తీసుకోని బోలేబాబా నుండి సరఫరా చేయించడం జరిగిందని చెప్పారు.కల్తి నెయ్యిని సరఫరా చెయించడం వెనుక ఆనాడు జగన్‌మొహన్‌రెడ్డి మంత్రి వర్గంలో ఉన్న ఓక మంత్రి,ఎమ్మేల్య,రాష్ట్రా స్థాయి అధికారి హస్తం ఉందని ఆరోపించారు.

శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి20,ప్రభాతవార్త :
మే 2023 నుండి మార్చి 2024 వరకు జరిగిన కల్తి నెయ్యిపై విచారణ జరపాలని కొరారు.వైసిపి హాయంలో జరిగిన కల్తి నెయ్యి వ్యవహారంపై రాష్ట్ర స్థాయిలో ఓక సిట్‌లాంటి కమిటి ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని డిమాండు

చేయడం జరుగుతుందని చెప్పారు.వైస్ జగన్‌మొహన్‌రెడ్డి ఎన్నడు కూడా హిందూ ధర్మంను పాటించలేదని,తిరుమలకు పట్టు వస్త్రాల సమర్పణకు ఎనాడు కూడా సతిసమేతంగా రాలేదని అన్నారు.ఓంటరిగానే వచ్చి తిరుమల పట్టు వస్త్రాలను సమర్పిచారని అన్నారు.శ్రీశైలంకు ఎనాడు రాలేదని,మీ ప్రభుత్వ హాయంలో విగ్రహాలను ధ్వంసం చేయడం,రధాలను తగలబెట్టడం వంటి కార్యక్రమాలు చేసారని అన్నారు.ఈ కల్తి నెయ్యి ఇతర పుణ్యక్షేత్రాలకు కూడా సరఫరా చేసిఉంటారని అనుమానం వ్యక్తం చేసారని అన్నారు.శ్రీశైలంలో 9వ తేది నాడు జరిగిన సంఘటనపై అవాస్తవాలను ఊదరగోట్టారని తెలిపారు.హిందూ దేవాలయాల గురించి,హిందు ధర్మం గురించి పాటించని వ్యక్తివి మీరు కూడా దేవాలయాల గురించి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని అన్నారు.శ్రీశైలంలో శివ స్వాములందరికి మంచి దర్శనం కల్పించామని తెలిపారు.శ్రీశైలంలో కుట్రకోణంగా జరిగినా సంఘటనపై కూడా ఒక హైలేవెల్ కమిటిని ఏర్పాటు చేసి విచారణ జరపాలని కొరారు.

శాంతి భద్రతల విషయంలో.. రాజీ పడొద్దు

: అవుకు పోలీస్ స్టేషన్ ఆకస్మికతనిఖీ : నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్.

అవుకు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:
శాంతిభద్రతల విషయంలో రాజీ లేకుండా విధులు నిర్వహించాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తెలిపారు. శుక్రవారం అవుకు పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ రూము, రికార్డు రూము, స్టోర్ రూము, లాకప్ గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్లో పెండింగ్ లో ఉన్న పలు రికార్డులు కేసుల వివరాలు వాటి దర్యాప్తు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలపై ఆరా తీశారు. అనంతరం పోలీసు సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సక్రమంగా నడుచుకోవాలని వారి సమస్యలను ఓపికతో విని చట్టపరంగా పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బాధితుల సమస్యలపై తక్షణమే స్పందించి వారికి న్యాయం చేసి పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలన్నారు. అలాగే స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలు జరగకుండా గ్రామసభలు ఏర్పాటు చేసి వారికి రోడ్డు ప్రమాదాలు సైబర్ క్రైమ్ నేరాలు, మహిళల భద్ర పై అవగాహన కల్పించాలన్నారు. అలాగే నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత పై ప్రజలకు వివరించాలని సూచించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో నియమించబడిన పోలీస్ సిబ్బందితో అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహాస్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్సీ గంగుల

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలకు ముందుగా వచ్చే శుక్రవారంను సంవత్సరపు చివరి శుక్రవారంగా పరిగణిస్తారు. అందువల్ల శుక్రవారం దిగువ అహోబిలం ఆలయంలో శ్రీఅమృతవల్లి అమ్మవారికి విశేష నవకలశ తిరుమంజనం నిర్వహించారు. శ్రీఅమృవల్లి అమ్మవారి తిరుమంజనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, కర్నూలు పార్లమెంటు వైస్సార్‌సీపీ పరిశీలకుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం శ్రీఅమృతవల్లి అమ్మవారికి మంగళగిరి ప్రభ ఉత్సవం విశేషనాగస్వర కచేరి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గుట్లూరు సుధాకర్‌రెడ్డి, అహోబిల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు.

విద్యాశాఖలో.. విలువలకు పాతర..!

సమాజంలో భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో గురువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. గురువును త్రిమూర్తులకు సమానంగా పూజించడతారు. కానీ కొంత మంది వారు అవలంభించే విధానాల వలన గురువుల స్థానికి మాయ మచ్చగా నిలుస్తున్నారు. విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులకు, యువకులకు ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయులు సమాజానికి కళంకం తీసుకొస్తున్నారు. అయితే ఎక్కువ శాతం మంది ఉపాధ్యాయులు దేశ భావి భారత నిర్మాతను తీర్చిదిద్ది సమాజానికి మేలు చేస్తున్నారు. మరికొందరు తమ ఆదర్శాలను భావాలను యువకుళ్లో నింపి సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తిరుగుబాటుకు ఊతమిస్తున్నారు. ప్రభుత్వాలు, ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంభిస్తే ప్రభత్వాలపై తిరుగుబాటుకు తిరుగులేని బాటలేస్తున్నారు. ఇలాంటి మహత్తమైన బాధ్యతలు భుజాలపై వేసుకుని ముందుకు సాగే ఉపాధ్యాయులు కొంత మంది అవినీతి అక్రమాలకు పాల్పడే ఉపాధ్యాయుల వల్ల ఉపాధ్యాయుల ఉనికిని భంగం కలిగించినట్టవుతుంది.

కర్నూలు, పిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి :
కర్నూలు జిల్లా విద్యాశాఖలో విలువలకి తిలోదకాలు ఇస్తూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యాశాఖలో నిబంధనలు తిలోదకాలు ఇస్తూ ఇష్టానుసారంగా వారు తోచిన విధంగా నిబంధనలు సవరిస్తూ, నిబంధనలలు నీళ్లు వదులుతున్నారు. కర్నూలు జిల్లా డిస్రినలట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డులో పలు అవినీతి అక్రమాలు చోటచేసుకున్నాయి. ఈ విషయంపై ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పోరాట ఫలితంగా ఇటీవల అవినీతి అక్రమాలు వెలుగు చూశాయి. జిల్లా విద్యాశాఖలో గతంలో పని చేసిన డీఈవోపై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఏకంగా ఉపాధ్యాయురాళ్లతో చిందులేసిన సంఘటనలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ శాఖలో పని చేస్తున్న కొంత

మంది ఉపాధ్యాయులు విధుల సక్రమ నిర్వహించకుండా రియల్ ఎస్టేట్ వడ్డీ వ్యాపారాలు చేసి కోట్లకు పడగలెత్తిన గురువులు ఉన్నారంటే అతశయోక్తికాదు. ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సామాన్య, మధ్యతరగతి వారిని నిలువునా ముంచి శ్రీకృష్ణ జన్మస్థానానికిమహాను భావులు కూడా ఉన్నారు. మరో ఉపాధ్యాయుడు ప్రభుత్వ ధనానికి కక్కుర్తి పడి భార్యకు విడాకులు తీసుకుని కారుణ్య నియామకంలో ఉద్యోగాన్ని సంపాధించిన ఘనలు సైతం ఈ శాఖలో ఉన్నారు. ఈ వ్యక్తి భార్యకు విడాకుల విషయంలో జిల్లా న్యాయ స్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించి విడాకులుతీసకున్న విషయం వెలుగు చూసింది. జిల్లా అధికారులకు..

● వివరాలు 2లో

కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన జిల్లా ఎస్పీ

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అకస్మికంగా తనిఖీచేశారు. స్టేషన్‌లోని రికార్డులు పెండింగ్ కేసులు, విధుల నిర్వహిణపై సమగ్రంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ అర్డర్ సమస్యల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిక్షణలో పోలీసులు అప్రమత్తంగా పనిచేయాలని పోలీసుసిబ్బందికి స్పష్టమైన అదేశాలు జారీచేశారు. జిల్లావ్యాప్తంగా నేరాల నియంత్రణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

కళ్యాణ వైభోగమే..

– జె.హోసళ్లిలో ఘనంగా సామూహిక వివాహాలు
– ఒక్కటైన 15 జంటలు

హాలహర్వి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; మండల పరిధిలోని జె.హోసళ్లి గ్రామంలో శుక్రవారం శ్రీ పట్టదస్వామి మఠం ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి. వేద పండితులు మంత్రోచ్చరణలతో కళ్యాణ వైభోగమే అంటూ 15 జంటలకు వివాహాలు జరిపించారు. ఈ సందర్భంగా మఠం పీఠాధిపతి శంభు లింగస్వామి మాట్లాడుతూ ప్రతియేటా శివరాత్రి మాసంలో పట్టదస్వామి జీవితచరిత్రను పురాణ కార్యక్రమం ఐదు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. పురాణణ చివరి రోజు సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సామూహిక వివాహాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

– ఘనంగా పట్టదస్వామి రథోత్సవం...

మండలంలోని జె.హోసళ్లి గ్రామంలో శుక్రవారం శ్రీ పట్టదస్వామి రథోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికుఇ ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ, తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి

వారికి మంగళహారతులు, కోలాట, నందికోలు, ఖడ్గ ప్రదర్శన తితర సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. భక్తుల జయ జయ ధ్వనులతో స్వామివారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథాన్ని ఎదురు బసవన్నగుడి వరకు లాగారు. అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానానికి లాగారు. ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు బందోబస్తు నిర్వహించారు.

ప్రేమిస్తే...చంపేస్తారా..!

(మొదటి పేజీ తరువాయి) : కళాశాల యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇక్కడే ఉండి చదవాలని నిర్ణయించింది. అయితే అక్కడి విద్యార్థులకు కావలసిన కట్టుదిట్టమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో అమ్మాయి అబ్బాయి తిరిగి కలిసినట్లు తెలుస్తోందన్నారు. దీంతో విషయం వివాదంగా మారింది. గత వారంలో అమ్మాయి తల్లిదండ్రులు, బంధువులు కళాశాల వద్దకు వచ్చి అబ్బాయిని మాధవి నగర్ శకుంతల కళ్యాణమండపం ప్రాంతంలోని ఒక కార్యాలయానికి తీసుకెళ్లి దారుణంగా హింసించారు. అంతేగాక గాయపడిన అబ్బాయితో అతని తండ్రికి ఫోన్ చేయించి కర్నూలుకు పిలిపించారు. తన ముందే ఆ అబ్బాయిని మరింత దారుణంగా హింసించారని బాధిత తండ్రి కన్నీరు మున్నీరవుతూ చెబుతున్నారు. అంతటితో ఆగక ఇకపై కర్నూలులో కనిపిస్తే చంపేస్తామంటూ హెచ్చరించారు. దీంతో హుస్సేన్ ను తీసుకొని ఆయన తండ్రి స్వగ్రామమైన మంచాలకట్టకు వెళ్లిపోయారు. అయినప్పటికీ అమ్మాయి తల్లిదండ్రులు అతనిపై నిఘా పెట్టారు. హుస్సేన్ మిత్రుల ద్వారా అతన్ని కర్నూలుకు వచ్చేలాగా చేశారు. తమ కుమారుడి స్నేహితుల పాత్ర ఇందులో ఉందని బాధితులు చెప్తున్నారు. దాంతో బుధవారం తల్లిదండ్రులకు చెప్పకుండా హుస్సేన్ కర్నూలుకు వచ్చాడు. గురువారం ఉదయం కర్నూలు నగర శివారులో రైల్వే ట్రాక్ పై అతని మృతదేహం కనిపించింది. రైల్వే పోలీసుల సమాచారంతో బాధిత కుటుంబ సభ్యులు కర్నూలుకు చేరుకున్నారు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసి.. ఫలానా ఫలానా వ్యక్తులు తమ కుమారుని తన ముందే కొట్టారని... మరియు చంపేస్తామని హెచ్చరించారని.. ప్రస్తుతం వారే తమ కుమారుని చంపేశారంటూ ఫిర్యాదులో వివరించారు. అంతేకాక కళాశాలపై నమ్మకంతో తమ కుమారుని కళాశాలలో చేర్చితే... సరైన క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడమే కాక.. తమ కుమారుడిని అమ్మాయి తల్లిదండ్రులు తీసుకెళ్లి హింసించినప్పటికీ వారికి తెలియనట్లు ఉండిపోయారన్నారు. విషయం తెలిసిన తర్వాత తమ విద్యార్థి పై దాడి చేశారంటూ పోలీసులకు సమాచారం ఇవ్వలేదన్నారు. అప్పుడే వారు పోలీసులకు ఫిర్యాదు చేసి ఉంటే... పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదంటున్నారు. కావున తమ కుమారుడు మృతిలో కళాశాల పాత్రను కూడా విచారించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఆ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాశాఖలో.. విలువలకు పాతర..!

(మొదటి పేజీ తరువాయి) : మామూళ్లు ముట్టజెప్పి చదువులు చెప్పకుండా హాస్టల్ వార్డన్ గా వెళ్లి పేద పిల్లల కడుపు కొట్టిన ఉపాధ్యాయుడు కూడ ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే జిల్లా విద్యాశాఖలో పలు అవినీతి అక్రమాలు కోకొల్లలుగా ఉన్నాయి. ప్రస్తుత కొత్తగా బాధ్యత తీసుకున్న జిల్లా విద్యాధికారి సుధాకార్ నియమ నిబంధనలు పాటించడంతో అక్రమార్కుల గుండెళ్లో రైలు పరిగెత్తుతున్నాయి. జిల్లా సాధారణ పరీక్షల విభాగం (డీసీఈబీ) విధులు నిర్వహించడంలో విమర్శలకు తావు ఇస్తోంది. నిబంధనల ప్రకారం డీసీఈబీ కార్యదర్శిగా రెండు సంవత్సరాల పదవీ కాలం ఉంటుంది. అయితే అధికారుల తీరు వల్ల ఒక వ్యక్తి 9 సంవత్సరాలుగా ఆ పదవిలో కొనసాగుతూ అక్రమాలకు తెరలేపాడు. డీసీఈబీ సెక్రటరీగా ఒక సీనియర్ హెడ్ మాస్టర్ను జిల్లా విద్యా శాక అధికారిగా (డీఈవో) నియమిస్తాడు. సాధరణంగా ఈ పదవీకాలం రెండు నుంచి మహా అయితే 3 సంవత్సరాలు ఉంటుంది. డీసీఈబీ ఆధ్వర్యంలో ప్రమోటీవ్ అసెస్మెంట్ మరియు సమ్మటివ్ పరీక్షలు అకాడమీ టాలెంట్ ప్రకారం జరుగుతాయి. ప్రస్తుత సమాచారం ప్రకారం 2026 మార్చి, ఏప్రిల్ నెలలో జరిగే వార్షక పరీక్షల పశ్నపత్రాల తయారీ పంపిణీ ప్రక్రియను డీసీఈబీ పర్యవేక్షిస్తుంది. దీనికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించడంలో డీసీఈబీ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇందుక సంబంధించి ప్రభుత్వం నిర్వహణకు నిధులు కూడా మంజూరు చేస్తుంది అయితే ఈ పదవిలో ఉండే వ్యక్తి ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో పరీక్షల నిర్వహణ కోసం ఆయా పాఠశాలల నుండి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడి ఉన్నతాధికారుల చేతులు తడుపుతాడు. దీంతో ఆయనకు అడ్డూ అదుపు లేకుండా తన అధికారాన్ని చలాయిస్తూ అందినకాడికి దోచుకుంటాడు. డీసీఈబీ బోర్డు కార్యదర్శిగా గుట్టు చప్పుడు కాకుండా 9 సంవత్సరాలుగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా 9 సంవత్సరాలు ఆ పదవిలో కొనసాగుతున్నాడంటే ఆయన పై అధికారులను ఏవిధంగా మేనేజ్ చేసింటాడో దీనిని బట్టి అర్థం అవుతోంది. ఈ విషయంపై ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తేనే సాయిబాబ ప్రస్తుత డీఈవోకి ఫిర్యాదు చేశాడు. జిల్లాలో ప్రధాన ఉపాధ్యయుడిగా పని చేసి ఏ వ్యక్తి అయినా డీసీఈబీ బోర్డు కార్యదర్శికి అర్హులు అవుతారని తెలిపారు. ఈ విషయంపై ఫిర్యాదును స్వీకరించిన డీఈవో సుధాకర్ గత వారం డీసీఈబీ బోర్డు సెక్రటరిగా అర్హులైన ప్రధాన ఉపాధ్యాయులు ధరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటన విడుదల చేశారు. అక్రమాలపై ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నాయి. డీసీఈబీలో జగుతున్న అక్రమాలపై డీఈవో సుధాకర్ను వివరణ కోరగా నేను బాధ్యతలు తీసుకుని రెండు నెలలు కావస్తోంది. నా దృష్టికి ఎలాంటి అవినీతి అక్రమాలు వచ్చినా తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటానని తెలిపారు. డీసీఈబీ కార్యదర్శిగా నిబంధనలకు విరుద్ధంగా 9 ఏళ్లు విధులు నిర్వహించిన వ్యక్తిపై నాకు ఇటీవలె ఉపాధ్యాయ సంఘం ద్వారా ఫిర్యాదు అందిందని తెలిపారు. తక్షణమే డీసీఈబీ కార్యదర్శిగా కొత్త వాళ్లను ఎంపిక చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఇదే కాకుండ విద్యాశాఖలో ఎలాంటి అక్రమాలు కలిగినా తన దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ముగిసిన జిల్లాస్థాయి అర్ట్స్ అండ్ కల్చరల్ పోటీలు

నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లో ప్రత్యేక అవసరాల పిల్లల జిల్లాస్థాయి ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీలు శుక్రవారం ముగిసిశాయి. ఈసందర్భంగా ఐఈ జిల్లా సమన్వయకర్త జనగ్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలకు పిల్లల ప్రతిభను గుర్తించి తయారుచేసే తల్లిదండ్రులకు ప్రత్యేక ఉపాధ్యాయులకు అభినందనలు. విద్యార్థులు చేస్తున్న డ్యాన్స్‌లకు, పాడే పాటలకు వారు వేసిన వివిధ వేషధారణలను చుస్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ముఖాల్లో ఆనందం ఎంత ఖర్చుచేసినా దొరకదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన రాష్ట్ర సమగ్ర శిక్షకు తల్లిదం డ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఏఎంవో మాధవిలత, బనగానపల్లె మండలవిద్యాధికారి స్వరూప, ప్రసన్నకుమార్ వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చేసిన డ్యాన్సులు, నృత్యాలు ఎంతగానో అలరించాయని వారు చేస్తున్నప్పుడు మిగతవారు పిల్లలు కూడ వెనకనుంచి చేస్తుంటే ఆ ప్రాంతమంతా ఎంతో ఆనందరం మనసుకు సంతోషాన్ని కలిగించిందన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థినికి ప్రశంస పత్రాలు అందజేశారు. అలేసో 3 ప్రసన్నకుమార్, జిల్లా సహాయ సమన్వయకర్త శ్రీనివాసులు, ఐఈఆర్టీలు మధుసూధన్‌రెడ్డి షంషుద్దీన్ పాల్గొన్నారు.

ఆలయ ఉత్సవాలకు బారీ కేడ్లు అందించిన దాతల ఔదార్యం మహోన్నతమైంది

కోడుమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః స్థానిక శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయలో జరిగే ఉత్సవ కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఉండేందుకు ప్రముఖ సిమెంట్ కంపెనీ వారు రెండు లక్షల రూపాయల విలువ చేసే బారీ కేడ్లు అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. గత మూడు నెలల కిందట సిమెంట్ కంపెనీకి చెందిన

అంతరాష్ట్ర అధికారి మల్లారెడ్డి ఇక్కడి ఆలయంను సందర్శించారు. ఇలాంటి దేవాలయం ఈ ప్రాంతంలో రూపాంతరం చెందడం దైవ సంకల్పమేనన్నారు. ఇక్కడ తలపెట్టిన ఆలయ పునర్మిణాలు త్వరితగతిన పూర్తి కావాలని ఆ దేవ దేవుని కరుణా కటాక్షం కల్పించాలని కోరుతున్నానని మల్లారెడ్డి ఆశాబావం వ్యక్తం చేయడం అభినందనీయమనే చెప్పాలి. ఏది ఎమైన ఇచ్చిన మాట ప్రకారం ఆ కంపెనీకి చెందిన జిల్లా అధికారి ఇక్బాల్ భాషా శుక్రవారం హరి హర మహాక్షేత్ర శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త ఎద్దుల మహేశ్వరరెడ్డి ఆలయ కమిటీ సమక్షంలో బారీ కేడ్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పెనుమాడ రాజశేఖర్, ఎస్.జి దామోదర్, వెంకటస్వామి, విజయ్‌కిశోర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతలపై ప్రచారం

గడివేముల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; మహాశివరాత్రి పండగ నేపథ్యాన్ని పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గని గ్రామంలో

త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండగపై ప్రచారం నిర్వహించారు. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి శ్రద్ధగా జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానంను తెలియజేయాలని అర్థమని తెలిపారు. త్రిగుణములు లేని స్థితిని రాత్రి అంటారన్నారు. శి అనే బీజాక్షరం అగ్నికి గుర్తు, వ అనే బీజాక్షరం నీరుకి గుర్తు అగ్ని ఏవిధంగా నీటిని దహించి ఆవిరి చేస్తుందో అలాగే జ్ఞానాగ్ని అనేది కర్మను కాల్చి వేస్తుందన్నారు. తద్వారా జీవుడు జన్మలు నుంచి బయట పడి మోక్షం పొందుతారని, అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి అని అంటారన్నారు. విలువైన సమయాన్ని, ఆయుష్షును దైవ ధ్యాసలో ఉంచాలనేదే ఈ పండగ అంతరార్థమని తెలిపారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మిడుతూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కె.రామచంద్రుడు, గోకారి, శీను, రాఘవేంద్ర, రవి, జగదీష్,సుబ్బలక్ష్మి,సుజాత, హైమావతి,రమణమ్మ, రంగమ్మలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటీవేషన్ క్లాసులు

– ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్

గడివేముల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేములలోని అన్ని జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన, మోటివేషన్ తరగతులను శుక్రవారం జేఎస్‌డబ్ల్యూ వారి సహకారంతో నిర్వహించారు.

ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సైకాలజిస్టు డాక్టర్ లక్ష్మణ్ దాదాపు రెండు గంటలపాటు పదో తరగతి విద్యార్థులు రాయబోయే పరీక్షల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు, పాఠశాల హెచ్ఎంగా పనిచేసిన విక్టరీ ఇమ్మానియేల్, జేఎస్‌డబ్ల్యూ సీఎస్ఆర్ హెడ్ రవికుమార్, హెచ్ఆర్ హెడ్ బాబు బృందం పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చదువులో రాణించాలని, పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు పది పరీక్షలు జీవితానికి ఓ మెట్టు అని వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐదవరోజు కొనసాగిన క్వాంటం టెక్నాలజీపై శిక్షణ

కర్నూలు విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః రాయలసీమ మరియు క్లస్టర్ యూనివర్శిటిల సంయుక్త ఆధ్వర్యంలో క్వాంటం టెక్నాలజీపై రాయలసీమ యూనివర్శిటి సెనెట్ హాల్‌లో నిర్వహిస్తున్న 6 రోజుల అధ్యాపకుల శిక్షణ కార్యక్రమం (ఎఫ్‌డిపి) ఐదవరోజు కొనసాగింది.

ఉదయం సెషన్‌లో కర్నూలు ఐఐఐటిడిఎం సైన్సు విభాగాల అధ్యక్షులు డా.పాండియరాజన్ క్వాంటం కమ్యూనికేషన్స్, క్వాంటం ఎనరేజర్స్, క్యూఏడి గురించి అధ్యాపకులకు అవగాహన కల్పించాచారు. మధ్యహ్నం మొదటి సెషన్‌లో భాగంగా సిఎస్ఐఆర్-ఎన్‌పిఎల్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ఆచార్య జి భగన్‌నారాయణ ను వీసీ సత్కరించారు. ఈకార్యక్రమంలో రాయలసీమ విశ్వవిద్యాలయ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.విజయకుమార్ నాయుడు, ఎఫ్‌డిపి కన్వీనర్, వర్శిటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందరానంద పుచ్చ, మరో కన్వీనర్ క్లస్టర్ యూనివర్శిటి క్యూఐసి కో ఆర్డినేటర్ డా.ఎం పద్మావతితో పాటు రాయలసీమ యూనివర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ సి విశ్వనాథ్‌రెడ్డి, ఆచార్చ సివి కృష్ణారెడ్డి, ఆచార్య ఆర్ భరత్‌కుమార్, క్లస్టర్ యూనివర్శిటి వాయిజ్‌తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. నేటి మధ్యాహ్నం జరిగే ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న క్విన్‌పోసిస్ సంస్థ వ్యవస్థాపక సీఈవో, ప్రధాన శాస్త్రవేత్త ఆచార్య మహేశ్వర్‌రావు వల్లూరి క్వాంటం టెన్నాలజీలోని ఉపాధి అవకాశాల గురించి వివరిస్తారు.

శిక్షణా కార్యక్రమం పరిశీలన

చాగలమర్రి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః

మండలంలోని ముత్యాల పాడు గ్రామంలోని బర్స్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కార్యక్రమాన్ని డీఈవో జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్ భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నాలుగు రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణ సౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌కు చెందిన స్కౌట్స్, గైడ్‌లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కౌట్స్ క్రమశిక్షణకు మారుపేరని ప్రతివిద్యార్థి ఇందులో చేరాలన్నారు. స్కౌట్స్ సర్టిఫికెట్ కలిగిన విద్యార్థులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. అనంతరం డిఈవోను బర్స్ కరస్పాండెంట్ పాల్‌రాజారావు, హెచ్ఎం సింధూరలు సన్మానించారు. కార్యక్రమంలో పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రఘురామిరెడ్డి, జిల్లా సౌట్స్ అధికారులు అంతోనిలియా, పర్ణాణ, కార్యదర్శి శ్రీనివాసులు, పీడీలు ఆశా జ్యోతి, భారతి, అపుస్మా అధ్యక్షులు అమీర్‌బాష పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన టీడీపీ నాయకుడు

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామానికి చెందిన విఆర్ఏ కంబగిరి నాయుడు కుటుంబీలు గత బుధవారం మీర్జాపురం నుండి కొలిమిగుండ్లకు వస్తుండగా మీర్జాపురం వాటర్ ట్యాంకు సమీపంలో రోడ్డుకిరువైపు కంపచెట్లు ఉండడంతో మలుపు తిరుగుచుండగా కొలిమిగుండ్ల నుండి మీర్జాపురం వైపు వస్తున్న కారు మోటార్‌సైకిల్‌ను ఢీకొనగా విర్ఆర్ఏ కుటుంబీలకు

గాయాలు కాగ కర్నూలులో అనిలియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విఆర్ఏ కుటుంబీకులను టీడీపీ నాయకులు మండల ప్రచార కార్యదర్శి కోటపాడు శివరామిరెడ్డి, మీర్జాపురం టీడీపీ నాయకులు బి చిన్నపురెడ్డి, సురేష్‌లు బాధితులను పరామర్శించారు.

ఆరోగ్యకేంద్ర నిర్మాణానికి భూమిపూజ

మహానంది, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః మహానంది మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి కెసికెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి భూమి పూజ చేశారు. ఎంపీపీ యశశ్వినిరెడ్డి తహశీల్దార్ రమాదేవి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు శామల జనార్ధన్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నరాల మౌలిశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చొరవతో మంజూరు చేసిన రూ.36 లక్షలతో ఆరోగ్యకేంద్రాన్ని

నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిఒక్కరికి ఆరోగ్యకేం ద్రం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామ సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మ, మాజీ మండల అధ్యక్షులు మధు, ఉప సర్పంచ్ పోక ఉశేని, వేమూరి కేశవరావు, సాయిబాబా, పెద్ద బుజ్జి, రాముడు గౌడ్, నంది శ్రీను, భూపాల్‌రెడ్డి, నాగేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

ఆదాయ వనరులను పెంపొందించుకోవాలి

చాగలమర్రి. ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః

ప్రతిగ్రామపంచాయితీ సొంత వనరులను పెంపొందించుకోవడం ద్వారా అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో తాహేర్ వుశేన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 2025-26కు సంబంధించి పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు కేవలం కేంద్రం ఇచ్చే నిధులపై ఆధారపడకుండా సొంత ఆదాయ మార్గాలను చూసుకోవాలన్నారు. అనంతరం శిక్షకులు ప్రదీప్, అన్సర్ బాష, నరేంద్రలు గ్రామ పంచాయితీల ఆదాయ వనరులకు సాంకేతిక వ్యూహంపై శిక్షణ ఇచ్చారు. జిఎస్‌డబ్ల్యుఎస్ డిప్యూటి ఎంపీడీవో తారకేశ్వరీ, పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

పదవతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః

పదవతరగతి పరీక్షల నిర్వహణ పకడ్బందిగా నిర్వహించి ఎటువంటి ఇబ్బందులకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి రామునాయక్ సంబంధిత అధికారులను అదేశించారు. శుక్రవారం డిఆర్వో చాంబర్‌లో పదవతరగతి పరీక్షల నిర్వహణపై డిఆర్వో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఈవో జనార్ధన్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచి సిఐ సూర్యమౌలి, జిల్లా ఖజాన అధికారి లక్ష్మీదేవి, సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే పదవతరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 18,510 మంది, ఓకేషనల్ విద్యార్థులు 6,268 మంది, ప్రైవేట్ విద్యార్థులు 257 మంది మొత్తం 25,035 మంది విద్యార్థులు సజావుగా పరీక్షలు సజావుగా నిర్వహించడానికి 130 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్నిపరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని ప్లయింగ్ స్క్వాడ్‌లకు డిప్యూటి తహశీల్దార్‌లను కేటాయించాలని డిఆర్వో అదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించడం జరగదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి త్రాగునీటిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు డిఆర్వో సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష కేంద్రాల్లో తగినంత లైటింగ్ కల్పించాలన్నారు. మాల్ ప్రాక్టిస్‌కు ఎటువంటి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా జరగడానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు అదేశించారు. పరీక్షాకేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కార్మికశాఖ అధికారులను అదేశించారు. పరీక్షలు ముగిసిన వెంటనే సమాధాన పత్రాలను తగిన భద్రతతో పోస్టల్ కార్యాలయాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్‌శాఖ అధికారులను అదేశించారు.

ఆటోకార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కార్మికులు అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని పెరుగుతున ఇంధన ధరలు, వాహన రుణభారం అనారోగ్యసమస్యలు ప్రమాద భీమా లేనివంటి కారణాల వల్ల జీవనం కష్టసాధ్యమయిందని అందువల్ల ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆరోగ్యభీమా సౌకర్యం, ప్రమాధ భీమా పరిహార వృద్ధాప్ప పించను, అత్యవసరం వంటి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమా ండ్ చేశారు. అనంతరం ఈనెల 26న జరిగే ప్రధమ మండల మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు చంటి, ఉపాధ్యక్షులు శ్రీరంగా, కార్యదర్శి కంబగిరి స్వామి, ట్రెజరి రాజు, సుబ్రమణ్య ఆచారి, రామయ్య సురేష్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇండస్ట్రీయల్ విజిట్

చాగలమర్రి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి మరియ పదవతరగతి విద్యార్థులు అకాడమి కార్య

సీపీఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

– సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపు

మంత్రాలయం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో మార్చి నెల 1, 2, 3 తేదీల్లో జరిగే సీపీఐ పార్టీ జిల్లా స్థాయి సైతాంతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మంత్రాలయంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హిందూ, ముస్లీంల మధ్య మత ఘర్షణ సృష్టించి భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన మత స్వేచ్ఛ మత సాంప్రశ్యతకు భంగం కలిగించేటువంటి పద్ధతుల్లో లౌకిక వ్యవస్థని దెబ్బ తీస్తున్నాయన్నారు. విభిన్న సంస్కృతులు మతాలున్నటువంటి భారతదేశంలో ఉన్న ప్రజలందరూ భారతీయులే అన్న స్నేహపూరితమైన వాతావరణాన్ని కలిగించేందుకు మత సౌంద్రసేతను కాపాడేందుకు భారత పౌరులకు ప్రశ్నించే హక్కును విమర్శించే హక్కును దూరం చేసే పద్ధతుల్లో ప్రశ్నించే వారిని తీవ్రవాదులుగా అసాంఘిక శక్తులుగా చూపిస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. భారత రాజ్యాంగంలోని లౌకిక స్వామివాద పదాలను తీసివేసి భారతదేశ ప్రజాస్వామ్య వ్యవసకుఉ కలలిగిరేఏ విధంగా వ్యవహరిస్తున్న నయన్నారు. కర్నూలు జిల్లాలో సీపీఐ పార్టీ గ్రామాల్లో శాఖలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలబడి జిల్లాలోని పెత్తందారులకు ఫ్యాక్షనిస్టు రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పదుల సేవలో ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ.20 వేల కోట్లు కేటాయించాలని, నిరంతరం కరువు కాటకాలకు గురవుతున్న కర్నూలు జిల్లా అభివృద్ధి చెందాలంటే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు వేదావతి, గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్‌డీఎస్ కుడి కాలువకు నిధులు కేటాయించాలన్నారు. ఒర్వకల్లు పారిశ్రామిక హక్కులు స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్‌యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

మంత్రాలయం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; మండల పరిధిలోని మాధవరం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు..... రాయచూరు జిల్లా గణదాల గ్రామానికి చెందిన ఉరుకుందప్ప అనే వ్యక్తి చెక్‌పోస్టు మీదుగా కర్ణాటక మద్యం స్కూటీపై తరలిస్తుండగా తనిఖీ చేసి పట్టుకున్నామన్నారు. ఇందులో ఉన్న 48 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. స్కూటీని సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ హమేష్, గులఖాన్, రమణబాబు, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నా ్నరు.

6వ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తులు

రుద్రవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః ఈఏడాది 2026-27 విదా ్యసంవత్స రానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పాఠశాల హెచ్ఎం సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక ఆదర్శ పాఠశాలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవిద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు 23-02-2026 నుండి 3-03-2026 వరకు అన్‌లైన్ ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఇందుకు గాను పరీక్ష రుసుంగా ఓసీ, బీసీలకు రూ.200లు, ఎస్సీ, ఎస్టీలకు రూ.125లు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ అవకాశాన్ని అసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధరఖాస్తులకు అదనపు సమాచారం 9849215838 -9052577016 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

పోరాటం ద్వారానే సామాజిక న్యాయం

ఆదోని విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ప్రజా పోరాటాల ద్వారానే ప్రజలందరికీ సామాజిక న్యాయం లభిస్తుందని అందుకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ పట్టణ కార్యదర్శి టీవీ రేష్ పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన సభ అధ్యక్షత వహించారు కార్పొరేట్లకు పన్నుల మినహాయించి సామాన్య ప్రజలపై వివిధ రకాల పన్నుల రూపంలో ప్రభుత్వం విధిస్తుందని దీనిని ప్రజాసంఘాలు మహిళా సంఘాలు మేధావులు ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాలకు గుణపాఠం నేర్పాలని ఆయన అన్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ సుదర్శన్ మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం జరగాలంటే కార్పొరేట్లపైన పెద్ద ఎత్తున పన్నులు విధించాలని తద్వారా దేశ అభివృద్ధికి ఆ నిధులను ఖర్చు చేయాలని దీంతో కొంతవరకైనా పేద ప్రజలపై పన్ను భారం తగ్గి సామాజిక న్యాయం వైపు అడుగులు పడతాయని ఆయన అన్నారు దేశంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్లకు తొత్తులుగా మారి వారి బాబు కోసమే ప్రభుత్వాలు కృషి చేస్తానని ఆయన అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కలబావిరాజు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు గంగన్న పాల్గొన్నారు.

సామాజిక రక్షణకే న్యాయ దినోత్సవం

కర్నూలు లీగల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : ఈ రోజును పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షన వంటి సమస్య లను పరిష్కరించడానికే ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ , దుపాడు నందు ప్రపంచ సామజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతు సామాజిక న్యాయాన్ని ఆ క్నాక్షి స్తూ ఫిబ్రవరి 20 న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. విలువలు, స్వేచ్ఛ,వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలు అయ్యేలా చూడడం ఈరోజు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సామాజిక సంస్థలు ఈ దినోత్సవం రోజున సామాజిక న్యాయం పై ప్రజల్లో అవగాహన కొరకు ప్రచారం చేస్తాయని తెలిపారు. సామాజిక న్యాయం యొక్క అవశ్యకత గురించి విద్యార్థులకు బోధించడానికి పేదరికం, ప్రపంచ పౌరసత్వం, మానవ హక్కులు, వ్యక్తిగత అభివృద్ధి వంటి అంశాలు ప్రధానమైనవి అని తెలిపారు. అనంతరం సోషల్ జస్టిస్ కాన్సెప్ట్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు జడ్జి గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యన్. మగేశ్వరి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. ఎ. శివకుమార్, అడ్మినిస్ట్రేటర్ దావల్ ఈశ్వర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వలి, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో పెచ్చు మీరిన సామాజిక అసమానతలు..

బనగానపల్లె, ఫిబ్రవరి 20, ప్రభాత వార్త : దేశంలో సామాజిక అసమానతలు పెచ్చు మీరాయని అందరికీ సామాజిక న్యాయం దక్కేలా ప్రభుత్వ పెద్దలు చర్యలు తీసుకొని రాజ్యాంగాన్ని కాపాడాలని శుక్రవారం బనగానపల్లె పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సామాజిక న్యాయం కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను అంతం చేయాలని కుల,మత,లింగ వివక్షతల నిర్మూలనకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని కార్పోరేట్ల సంపదపై పన్నులు విధించాలి.ఆ సంపదను ప్రజలకు పునః పంపిణి చేయాలని పేర్కొన్నారు అదే సమయంలో జన గణనలో కుల గణన చేపట్టాలి.వాటి ఆధారంగా సామాజిక న్యాయం అందించాలని.దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రభుత్వ రంగ సంస్థలను,దేశ సహజ సంపద వనరులను కార్పోరేట్ లకు ధారాదత్తం చేయడం మానుకోవాలని.దేశ సంపదను పరిరక్షించాలని స నిరసన కార్య క్రమం ద్వారా తెలియజేశారు. సిపిఐ మండల కార్యదర్శి శివయ్య సిపిఐ జిల్లా సమితిసభ్యులు సంజీవులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎరి స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దమనయ్య మాల మహానాడు సంఘం నాయకులు నాగరాజు సిపిఐ మండల సమితి సభ్యులు మతేష్ ఖాదర్ సుబ్రహ్మణ్యం రవి,హోటల్ రాముడు పాల్గొన్నారు.

న్యాయవాదులు విదులు బహిస్కరణ

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : కోవెలకుంట్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జర్జి కోర్టులో శుక్రవారము న్యాయవాదులు విదులు బహిస్కరించి కోర్టు బయట దర్నా చేపట్టారు. ఈసందర్భముగా సీనియర్ న్యాయవాదులు ప్రేమనాద్, జియల్ నరసింహులు, శ్రీనివాసులు మాట్లాడుతూ హైదరాబాదులో మహిళా న్యాయవాది స్వప్నను మరియు గత మూడు రోజుల క్రితము మహమ్మద్‌ఖాదర్ అనే న్యాయవాదులను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని అలాగే వారి తరుపున ఏ న్యాయవాది వాదించకూడదనిడిమాండు చేశారు అలాగే న్యాయవాదులపై జరుగుతున్నఅత్యాంకాండపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని అరోపించారు. న్యాయవాదులపై కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు మౌనము వీడి న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఓబులసు, సెక్రటరీ రమేష్, న్యాయవాదులు చంద్రుడు, సుదాకరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..సహకరించండి

వెల్దుర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి పాతబస్టాండ్‌లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను ఎత్తుగా ఉంచేందుకు దిమ్మెలు ఏర్పాటుచేస్తున్నామని విద్యుత్ ఏఇ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల21న శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకుతహశీల్దార్,ఎంపిడిఓ,సిఐ కార్యాలయాలు, స్టేట్‌బ్యాంక్, యూనియన్‌బ్యాంక్, పాతబస్టాండ్, రైల్వేస్టేషన్ ఏరియాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు అధికారులు, ప్రజలు, వినియోగదారులు సహకరించాలని ఏఇ కోరారు.

ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

గోనెగండ్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో ఉపాధి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బోయ నీలకంఠ(22) శుక్రవారం తెల్లవారుజామున చికిత్సపొందుతూ మృతి చెందాడు.మృతుడు నీలకంఠ టీడీపీ కార్యకర్తగా కొనసాగుతూ ఉపాధి పథకంలో పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు.మృతుడికి తల్లి గోపాలమ్మ,తండ్రి లింగన్న ఉన్నారు.వీరికి మూడు ఎకరాల పొలం ఉంది.గత కొంత కాలంగా టీడీపీ కార్యకర్తగా పార్టీకికోసం పనిచేస్తు ఉపాధి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా కొనసాగుతున్నాడు. ఇటీవల రాగిమాన్‌దొడ్డి గ్రామానికిచెందిన యువతితో పెళ్లి నిశ్చయం అయింది.మార్చి 5,6తేదిలలో వివాహం జరగనుంది.అయితే నీలకంఠకు ఈ నెల 6వ తేదిన నుంచి జ్వరం వచ్చింది.స్థానిక వైద్యులు దగ్గర చికిత్స చేయించినప్పటికి వ్యాధి నయం కాలేదు.దీంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు 12వ తేది వెళ్లారు.అక్కడ వైద్యం చేయించినప్పటికి ద్యాధి నయం కాలేదు.రక్త హీనత కారణంగా కొలుకోలేక శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఉపాధి సిబ్బంది ఎంపీడీవో మణిమంజరి,సీఈటీఏ బషీర్,ఏపీఎం,దహనసంస్కారాలకు రూ.22వేలు మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు.అలాగే మండల టీడీపీ నాయకులు తిరుపతయ్య నాయుడు, నజీర్ సాహెబ్, బేతాల బడేసాబ్, రామాంజినేయులు, ఐరన్‌బండ బాషా,గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి, మహల్ రహంతుల్లా, రమణ చౌదరి, రాంపురం రఫిక్,రమేష్‌నాయుడు, తమవంతు సహాయంగా దహనసంస్కారాలకు రూ.10వేలు అందజేశారు. మృతుని కుంటుబానికి ఎల్లవేళల అండగా ఉంటామని వారు తెలిపారు.

నిత్యన్నదాన వితరణకు దాత విరాళం

శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి 20, ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు హైదరాబాద్ వాస్తవ్యులు ఎస్.మాధురి అనుదాత రూ.1,00,116/-ల విరాళమును పర్యవేక్షకులు యం.మల్లికార్జునకు అందజేసారు. దాతకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలి

ఆదోనిలీగల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సక్రమంగా పౌష్టికాహారాన్ని అందించాలని కర్నూలు ఐసీడీఎస్ పీడీ విజయ ఆదేశించారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని తిక్కస్వామి దర్గా ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సీడీపీఓ డిల్లీశ్వరి, సూపర్‌వైజర్ సావిత్రితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా, పిల్లలు వారికి ఆహ్వానం పలికారు. పీడీ పిల్లల హాజరు, పిల్లలకు అందిస్తున్న ఆహారంను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. హాజరు పట్టిక, స్టోర్‌లో సరుకుల నిల్వలు, కేంద్రం పరిశుభ్రతను తనిఖీ చేసి పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. వారిలో సెల్ఫీ ఫోటో తీసుకుని రికార్డులో వెరీ గుడ్‌గా నమోదు చేశారు. ఎప్పుడూ ఇలాగే మెయింటైన్ చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కార్యకర్త ఎం.సరోజమ్మ, ఆయా ఓంకారమ్మ ఉన్నారు.

నెలాఖరులోగా రైతు పేర్లు నమోదు చేసుకోవాలి..

కోసిగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త : సమయం తక్కువగా ఉందని ఈ నెల చివరి నాటికి రైతులు రిజిస్ట్రర్‌లో తమ పేర్ల నమోదు చేసుకోవాలని కోసిగి మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ రైతులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్‌కు సంబందించిన లబ్దిని పొందడానికి సమయం తక్కువగా ఉందని కేవలం వారం రోజులు మాత్రం అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రయోజితపథకాల అమలులో కీలకమైన 11 అంకెల యూనిక్ ఐడిని పొందేందుకు తప్పని సరిగా రిజిస్ట్రర్ చేసుకోవాలన్నారు. కాగాకోసిగి మండలంలో మొత్తం 11,238 మంది పిఎం కిసాన్ లబ్దిదారులు ఉండగా వారికి 9,308 లబ్దిదారులు మాత్రమే రైతురిజిస్ట్రర్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.. ఇక మిగిలిన 1930 మంది రైతులు ఇంకా తమ పేర్లనురిజిస్టర్‌లో నమోదు చేసుకోవాల్సి ఉందన్నారు. అయితే రైతు రిజిస్టర్‌లో పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే పిఎంకిసాన్, అన్నదాత సుఖీభవ, పంటనష్ట పరిహారం, పెట్టబడి రాయితీ, పంటల బీమాలాంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు.. కావున రైతులు తమ పేర్లను రైతు రిజిస్ట్రర్‌లో నమోదు చేసుకునేందుకు రైతు సేవ కేంద్ర సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారిని రైతులు సంప్రదించాలని కోరారు..ఇకపోతే అన్ని ప్రభుత్వ పథకాలకు కేంద్ర బిందువుగా ఉన్న పంట నమోదు కొరకురైతులు సహకరించాలని, ఇప్పటి దాకా సుమారు 85 శాతం పంట నమోదు కార్యక్రమం పూర్తయిందన్నారు. రానున్న రబీ సీజన్ నుండి ఎపిఎఐఎంఎస్ 2.0 అనే మొబైల్ దరఖాస్తు ద్వారా రైతులు స్వంతగా ఈ పంట నమోదు చేసుకోవచ్చని సూచించారు.

నేడు కోవెలకుంట్లకు మంత్రి రాక

కోవెలకుంట్ల, పిబ్రవరి 20, ప్రభాతవార్త : రాష్ట్ర రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతులశాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి నేడు కోవెలకుంట్లకు వస్తున్నట్లు ఈఓ ప్రకాశ్‌నాయుడు చెప్పారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగ స్వచ్ఛంధ్రా, స్వర్ణాంధ్రా కార్యక్రమము నిర్వహిస్తున్నారు.అందులో బాగంగా బనగానపల్లె నియోజక వర్గంలో జరిగే స్వచ్ఛఅంధ్రా, స్వర్ణాంధ్రా కార్యక్రమములో మంత్రి పాల్గొంటారని చెప్పారు. ఈకార్యక్రమము ఉదయం 8.30నిమిషాలకు ప్రారంభము అవుతుందని చెప్పారు.పట్టణంలోని చౌడేశ్వరి దేవాలయం వద్ద నూతన పుర:నిర్మాణము చేపట్టిన మినరల్ వాటర్‌ప్లాంటును మంత్రి బిసి ప్రారంబించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరును అందించ నున్నారు. కావున పట్టణ పరిదిలో ఉన్న అదికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది ప్రజాప్రతినిదులు, పాల్గొనాలని కోరారు.

మురికి నీటి కుంటలుగా మారిన కాలనీలు

కోడుమూరు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా వీధులు మురికి నీటి కుంటలుగా మారాయని స్థానిక సిపిఐ పార్టీ నాయకులు పంచాయతీ పాలక వర్గం,పంచాయతీ అధికారుల పనీతీరుపై మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కోట్ల విజయభాస్కరరెడ్డి కాలనీల్లో పారిశుద్ధ్యం పెరుకిపోయింది. దీంతో ఆ కాలనీ వాసులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులపై సిపిఐ పార్టీ కాలనీని సందర్శించి అక్కడ నెలకొన్న పారిశుద్ధ్యంపై పంచాయతీ అధికారుల పనితీరును ఎండగట్టారు. అధికారుల వైపల్యాలతోనే పట్టణంలో ఆయా వీధులు మురికీ నీరు అంతా రోడ్లపై పారుతూ వాటి మధ్యలోనే ప్రజలు సహజీవనం చేస్తూ పలు అంటూ రోగాల బారిన వాపోయ్యారు. సిపిఐ నాయకులు పంచాయతీ పాలక వర్గం,పంచాయతీ అధికారుల వైపల్యాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తక్షణమే పట్టణంలో ఆయా వీధులుల్లో అపరిశుభ్రంగా మారిన ప్రాంతాలల్లో యుద్ధప్రాతిపదికనగా చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పంచాయతీ అధికారులకు మురికి కాల్వల పరిస్థితులను మెరుపర్చాలని కోరుతూ సిపిఐ నాయకులు వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు బి.రాజు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం

ఆస్పరి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: అంతర్జాతీయ సామాజిక న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్తానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. దేశ రాజ్యాంగాన్ని పరిరక్షంచు కోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సహజ సంపద వనరులను కార్పోరేట్లకు ధరా దత్తం చేయడం మానుకోవాలని వారు తెలిపారు. నయకులు రమేషఖ్, హానుమంతు, చంద్ర, నాగరాజు, రంగన్న, నాగేష్, గోపాల్, గజిని, దస్తగిరి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసుంకులా పరమేశ్వరీ విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

నందికొట్కూరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీశ్రీశ్రీ మారెమ్మ సహిత సుంకుల పరమేశ్వరీ అమ్మవార్ల విగ్రహా పత్రిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9.50కి మేషలగ్న శుభ పుష్కారాంశము నందు విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం గ్రామ పెద్దలు పోచా నాగిరెడ్డి, మాజీ సర్పంచులు కట్ట సత్యంరెడ్డి, కేశవరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవార్లకు ప్రదోష పూజలు, మండప అవహాన పూజలు, వాస్తు, నవగ్రహా యోగిని మండప దేవత అవాహానము, అగ్ని ప్రతిష్టాపనము, తీర్థ ప్రసాదములు, వేద ఆశీర్వచనము తదితర పూజా కార్యక్రమాలు చేశారు. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిష్ట మహోత్సవం సంధర్భంగా గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ పర్యవేక్షణలో గట్టి భంధోభస్తు ఏర్పాటు చేశారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త: అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాచ్యుటి, పిఎఫ్. ఈఎస్ఐ అమలు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నరసింహయ్య భవనంలో యూనియన్ అధ్యక్షురాలు శోభారాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, అంగన్వాడీఈ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మల మాట్లాడుతు రేపటి తరం కోసం నేటి బాలలు వారి తల్లుల సంరక్షణ పనులలో అంగన్వాడీల శ్రమ భాధ్యతలు ఎంతో కీలకమని, గర్భిణీలకు, బాలింతలకు, శిశువుల పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో వారికి సమతుల్య ఆహారం అంధించడంలో పిల్లల మనోభావాలను మెరుగుపరచడంలో ఐసిడిఎస్ లక్ష్యాలను ముందుకు తీసుకొని పోతున్నది అంగనన్వాడీలు అని వారన్నారు. భారతదేశంలో ఐదు సంవత్సరాల లోపు ప్రతి వెయ్యి మంది పిల్లలలో మరణాల రేటు 100 పైగా ఉండేదని నేడు 28 శాతానికి తగ్గిందన్నారు. 42 రోజులు సుధీర్ఘ ససమ్మెను కొనసాగించిన సమయంలో కూటమి నాయకత్వం మేము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన ఇంత వరకు ఏది అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైన కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాలని వారు కోరారు. ఈ సమావేశంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా

నేరాలపై భయపడకుండా ఫిర్యాదు చేయాలి : సిఐ గౌతమి

నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధిః మహిళలు నేరాలపై భయపడకుండా ముందుకు వచ్చిన పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ గౌతమి సూచించారు. నంద్యాల మహిళా పోలీస్‌స్టేషన్ సిఐ, సైబర్ క్రైం ఇంచార్జీ గౌతమి శుక్రవారం పాణ్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినిల కోసం అన్‌లైన్ సెల్ ్ డిఫెన్స్ ఫర్ ఉమెన్ పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళల వ్యక్తిగత భద్రత, సైబర్ నేరాల నివారణ, డిజిటల్ జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ గౌతమి మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికల దుర్వినియోగం, ఫేక్ ప్రొఫైల్స్ ఫిషింగ్ లింకులు, అన్‌లైన్ మోసాలపై సైబర్ స్టాకింగ్ వంటి నేరాలు

పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనుమానస్పంద లింకులను క్లిక్ చేయరాదన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోరాదని బలమైన పాస్‌వర్డులు ఉపయోగించాలని సూచించారు. హైదరాబాద్ నీలిట్ డైరెక్టర్ డాక్టర్ కొర్ర లక్ష్మణ్ మాట్లాడుతూ సెల్ప్ డిఫెన్స్ పద్ధతులు సురక్షిత వాతావరణం సృష్టించడం అన్‌లైన ప్రవర్తనలో జాగ్రత్తలు సైబర్ హైజిన్ వంటి అంశాలపై ప్రదర్శనతో కూడిన వివరణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీన్ డా.ఆశోక్‌కుమార్, డాక్టర్ రామిరెడ్డి, హెచ్ఓడి డాక్టర్ సుబ్బారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని సైబర్ నేరాల నిర్మూలనలో ప్రతిఒక్కరి పాత్ర ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వండి
- దేవనకొండ సీఐ వేణుగోపాల్

దేవనకొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలని దేవనకొండ సీఐ వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ విలేకరులతో మాట్లాడారు. మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లేటప్పుడు బంగారు ఆభరణలను ఎక్కువగా ధరించ వద్దన్నారు. వాకింగ్‌కు వెళ్లేటప్పుడు 40 నుంచి 60 సంవత్సరాల మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఊరి చివర ఉన్న ఇళ్లల్లో నివసించే ఒంటరి మహిళలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమాన స్పదంగా వెనుక నుంచి వస్తున్న బైక్‌లను గమనించాలన్నారు. ప్రమాదం అనిపించిన వెంటనే గట్టిగా అరవాలని, సమీప వ్యక్తుల సాయం తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో ఇళ్ల తలుపులు, కిటికీలు మూసి వేయాలన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు వేసి వెళ్లాలన్నారు. ఎక్కువ రోజులు ఎవరైనా బయటకు వెళ్తే పొరుగు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. వీలైతే ఇంటికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంటి వద్ద లైటింగ్ సదుపాయం ఉండేలా చూసుకోవాలన్నారు.

మోటార్ వాహనాలకు రోడ్డుపై వదిలిపెట్టకుండా సురక్షిత ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. రాత్రివేళల్లో అనుమాస్పదంగా ఎవరైనా తిరుగుతూ ఉంటే వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

రాజకీయంగా ఎవరికైనా విభేదాలు ఉండవచ్చు..

: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆది గుడిసె కృష్ణమ్మ.

ఆదోని ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : రాజకీయంగా ఎవరికైనా విభేదాలు ఉండవచ్చు కానీ దేవుడు ఫోటోను చెప్పులు ధరించి పట్టుకోవడం అనేది కోట్లాదిమంది భక్తుల గుండెల్లో గాయపడేలా చేసిన చర్యఅని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆది గుడిసె కృష్ణమ్మ అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు భక్తుల ఆరాధ్య దైవమైన వెంకటేశ్వర స్వామి వారి ఫోటోలను చెప్పులు ధరించి పట్టుకోవడం అత్యంత దారుణం అవమానకరం అని అన్నారు. శాసనమండలి ప్రజాస్వామ్యం ఆలయం అక్కడ ఇలాంటి ఘటన జరగడం రాష్ట్రానికి మచ్చని వెంటనే విచారణ ఆదేశించాలని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శాసన మండల లో క్షమాపణ చెప్పాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన నిబంధన అమలు చేయాలని అన్నారు. దేవుని అవమానించి రాజకీయ లాభాలు చూడాలనుకుంటే ప్రజల తీర్పు చాలా కఠినంగా ఉంటుందని భక్తుల మనోభావాలు పవిత్రమైనవని వాటిని చేస్తే రాజకీయాలకు మాపార్టీ ఎప్పటికీ మోనం పాటించదు. అవసరమైతే ప్రజలతో కలిసి రోడ్లపైకి వస్తామని ఇది మా సంకల్పం శ్రీవారి అవమానం హిందూ సమాజానికి అవమానం. విశ్వాసాలతో రాజకీయా ఆటలు ఆడొద్దు దేవుని అవమానించిన వారిని క్షమించరు భక్తులకు గౌరవం కోసం పోరాటం కొనసాగుతుంది అని అన్నారు

వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మ వార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

జొన్నగిరి జెడ్పీ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

తుగ్గలి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త: మండల పరిధిలోని జొన్నగిరి జడ్పీ హైస్కూల్లో శుక్రవారం సైబర్ మోసాలు, మహిళలు..బాలలపై నేరాలు, ఫోక్సో చట్టం, అత్యవసర సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జొన్నగిరి ఎస్సై మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విలువైన సలహాలు సూచనలు చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల ఫోన్ కాల్స్ ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఎవరితోను పంచుకోకూడదని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని వివరించారు. మహిళలు బాలలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబరు 1930, ఈవ్ టీజింగ్ బాల్య వివాహాలు మొదలైన వాటిపై ఎస్సై అవగాహాన కల్పించారు. పోలీసు శాఖ ఎల్లప్పుడు ప్రజల రక్షణకే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాజా రామోహాన్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు,

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- డిఈవో జనార్ధన్‌రెడ్డి

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురం బాచిపల్లెలో జిల్లా పరిషత్ పరిషత్ ఉన్నత పాఠశాలలను అకస్మికంగా తనిఖీచేశారు. పదవతరగతి విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు హాజరుశాతం తక్కువ కాకుండా చూసుకోవాలన్నారు. పాఠశాల ముస్తాబు కిట్స్ ఉపయోగించుకొని పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని రాబోయే పదవతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురు శిష్యుల బంధమే జోడు రథోత్సవం..!

- నేటి నుంచి సిద్ధలింగేశ్వర, గాదిలింగేశ్వరస్వాముల జోడు రథోత్సవాలు ప్రారంభం

హాలహర్వి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; గురుశిష్యుల అనుబంధానికి ఆదర్శంగా గూళ్యం గ్రామంలో శ్రీ సిద్ధలింగేశ్వరస్వామి, శ్రీ గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాలు జరగనున్నాయి.

- స్వామివారి చరిత్ర : కర్ణాటక గంగావతి తాలూకా మళ్లివసకేరి గ్రామంలో శాంతమ్మ, శంకరప్ప అనే దంపతులకు 60 ఏళ్ల వయస్సులో శ్రీ గాదిలింగేశ్వరస్వామి ఆరేళ్ల వయస్సులోనే తల్లిదండ్రులను, ఇంటిని వదిలి వెళ్లిపోయాడు. శిరుగుప్ప సమీపంలో ఉన్న అంబాదేవి మఠంలో గాదిలింగేశ్వరస్వామి అంబాదేవికి భక్తుడిగా ఉంటూ దేవి దర్శనం కోసం 12 సంవత్సరాల తపస్సు చేశాడు. ఒకరోజు అంబాదేవి ప్రత్యక్షమై గాదిలింగ నీకు ఏమి వరంలో కావాలో కోరుకోమని అంబాదేవి గాదిలింగేశ్వరుని అడిగింది. అయితే గాదిలింగేశ్వర స్వామి ఏమి వరము కోరలేదు. అప్పుడు అంబాదేవి లింగేశ్వర నీవు గూళ్యం గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజలను దైవం గురించి ఆధ్యాత్మికం వైపు నడిపించమని ఆదేశించింది. దేవి ఆదేశాల మేరకు గాదిలింగేశ్వరస్వామి గూళ్యం గ్రామానికి వచ్చాడు. గూళ్యం గ్రామంలో గాది అవర ఇంట్లో పశువుల కాపరిగా పని చేస్తూ ప్రజలకు దైవం గురించి, ఆధ్యాత్మికం భావాలు గురించి బోధించేవాడు. గాదిలింగేశ్వరస్వామి ఆధ్యాత్మిక భావాలతో ఎన్నో మహిమలు చేశాడు. దీంతో గ్రామంలోని అందరూ గాదిలింగేశ్వరస్వామిని దేవుడిగా కొలిచేవారు. తర్వాత గాదిలింగేశ్వరస్వామి బళ్లారిలో మరిస్వామి దగ్గరకు

వెళ్లి నేను నీకు శిష్యుడిగా ఉంటానని గాదిలింగేశ్వరస్వామి మరిస్వామిని అడిగాడు. అయితే మరిస్వామి నాతో నీకు శిష్యరికం వద్దు గూళ్యం గ్రామంలోనే నీకు గురు జన్మిస్తాడని మరిస్వామి చెప్పాడు. తిరిగి గాదిలింగేశ్వరస్వామి గూళ్యం గ్రామానికి వచ్చాడు. గంగాధరస్వామిని గురువుగా భావించుకుని గాదిలింగేశ్వర మరెన్నో పావడాలు, మహిమలు చూపించాడు. 1795లో గాదిలింగేశ్వర స్వామి జీవసమాధి అయ్యాడు. దీంతో గాదిలింగేశ్వర స్వామి ప్రజలు దేవుడుగా భావించి ఆయన జీవ సమాధి అయిన రోజున ప్రజలు ప్రతియేటా శివరాత్రి తర్వాత పంచమిరోజున స్వామివారి జోడు రథోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

- నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం

గూళ్యం గ్రామంలో శ్రీ సిద్ధలింగేశ్వరస్వామి, గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం అవుతాయి. ఈ ఉత్సవాలను ఐదు రోజులపాటు నిర్వహిస్తారు. 21న శనివారం గాదిలింగేశ్వర ఉచ్చాయం, 22న సిద్ధలింగేశ్వరస్వామి, గాదిలింగేశ్వరస్వాముల జోడు రథోత్సవ ఉత్సవాలు, 23న వసంతోత్సవం, 24న రథ చక్రాల పూజ, 25న ఎద్దుల ప్రదర్శన, ముగింపు పూజలు నిర్వహిస్తారు.

- భక్తులకు అన్ని ఏర్పాట్లు : సిద్ధలింగేశ్వర, గాదిలింగేశ్వరస్వాముల జోడు రథోత్సవ ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ తెలిపారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, అత్యవసర వైద్యం తదితర మౌలిక సదుపాయాలు, వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు.

- జోడు రథోత్సవ ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు :

గూళ్యం గ్రామంలో జోడు రథోత్సవ ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్‌రెడ్డి, హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 12 మంది ఎస్ఐలు, 6 మంది సీఐలు, 120 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 120 మంది పోలీసులు, 10 మంది మహిళా కానిస్టేబుళ్లు, ఇద్దరు స్పెషల్ పార్టీ పోలీసులతో పాటు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. ఉత్సవాల్లో రెండు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అడుగుకో ఒక గుంత..గజానికో గండం

- అవస్థలు పడుతన్న వాహనదారులు

బండిఆత్మకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః బండిఆత్మకూరు మండలంలోని మండల కేంద్రం నుంచి రామాపురం, లింగాపురం, సింగవరం, కడమలకాల్వ, ఈర్నపాడు, బి కోడూరు, వెంగల్‌రెడ్డిపేట తదితర గ్రామాలకు వెళ్లాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అడుగుకో గుంత.. గజానికో గండం ఉండడంతో వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం. ఆదారిలో గమ్యం చేరాలంటే నడుపు నొప్పులు రావాల్సిందే. ఒక గ్రామానికి ఇంకో గ్రామానికి చేరాలంటే మూడు కిలోమీటర్ల దూరంలో దాదాపు 500 గుంతలు ఉన్నాయంటే ఆ రమదారులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ సందర్భంగా పల్లెలకు అనుసంధానం చేసే రోడ్లన్ని గుంతలు లేకుండా చేస్తామని హామి ఇచ్చారు. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల స్పందన లేకపోవడం అయా గ్రామాల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అదేశాలున్నా క్షే త్రస్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా గుంతల రోడ్లను బాగుచేసి ప్రమాదాలు జరగకుండా వాహనదారులను కాపాడాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శ్రీ వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు

- ఆలూరు బీజేపీ యువ నాయకులు గుమ్మనూరు నారాయణ

హోళగుంద, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడని బీజేపీ ఆలూరు నియోజకవర్గ యువ నాయకులు గుమ్మనూరు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హోళగుంద మండలంలోని హెబ్బటం గ్రామంలో అట్టహాసంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన, శ్రీ శక్తి సవారమ్మ గ్రామ ముఖ ద్వార ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ ప్రపంచానికి వాల్మీకి రామాయణం ద్వారా శ్రీరాముని చరిత్రతో పాటు ప్రపంచానికి మంచి, చెడులను తెలియజేసిన వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడన్నారు. వాల్మీకు లందరూ ఐక్యమత్యంతో ఉండాలని, అన్ని రంగాల్లో రాణించాలన్నారు. హెబ్బటం గ్రామంలోని వాల్మీకులందరికీ గుమ్మనూరు ఫ్యామిలీ అంటే ప్రత్యేక అభిమానమన్నారు. గుమ్మనూరు ఫ్యామిలీపై చూపించే ఆదరాభిమానాలు జీవితాంతం మరిచిపోమన్నారు. అనంతరం నాయకులు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వన్నూరప్ప, శివ, హనుమంతు, పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

- వాల్మీకుల బోయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి

వాల్మీకుల బోయ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగపు నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు బుసినే చంద్రశేఖర్, బీసీవై పార్టీ జిల్లా నాయకులు ఎల్లార్తి అర్జున్‌లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని హెబ్బటం గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన, శక్తి సవారప్ప ముఖ ద్వార కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాల్మీకి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రపంచానికి వాల్మీకి గుణ గణాలతో పాటు శ్రీరాముడి జీవిత చరిత్రను

కూడా ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా యువత వాల్మీకి మహర్షి ఆశయాలకు అనుగుణంగా, ఆదర్శవంతంగా సమాజంలో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, కో కన్వీనర్ సులువాయి కన్నయ్య, కొండా అమరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి, లింగంపల్లి మౌనేష్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా పంచముఖి అంజనేయస్వామి విగ్రహ,ధ్వజస్థంభ ప్రతిష్ట

గోనెగండ్ల,ఫిబ్రవరి,20,ప్రభాతవార్త : మండల కేంరదమైన గోనెగండ్లలోని గంజహల్లి రోడ్డులోశు క్రవారం పంచముఖ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్థంభ ప్రతిష్ట, మహాగణపతి, సుబ్రమాణ్యం,నాగదేవతలు,నిభిశిల ప్రతిష్ట కార ్యక్రమం భక్తులు వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా పండితులు శాస్త్రోక్తంగా పూజలు, యాగాలు, యజ ్ఞం నిర్వహించారు. అనంతరం పంచముఖ అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టను వైభవంగా నిర్వహించారు.ఉదయం నుంచి గోపూజ,మహాగణపతి హోమం, రక్షోజ్ఞ హోమం, మహానైవేద్యం,ఆఖండ జ్యోతి ప్రజ్వలన, ప్రతిష్టా మూర్తుల అభిషేకం, జలాధివాసం, ధాన్యాధివాసం, ప్రతిష్ట మూర్తులకు పంచసుక్తాభిషేకం, సుబ్రమణ్య, నాగదేవతల మూలమం త్రాది హోమం నరసింహసుదర్శన హోమం గ్రామోత్సవం సాయంత్రం ధాన్యధివాసం, పుష్పాదివాసం, వస్త్రధివాసం, మహామంగళ హారతి,అనంతరం స్వాముల వారి విగ్రహవ ప్రతిష్ట యంత్రప్రతిష్ట శిఖర,ద్వజస్థంభ శీత

లాదుర్గ బోడ్డురాయి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ఈప్రతిష్ట కార్యక్రమంకు గోనెగండ్ల నుంచే కాకచుట్టపక్కల పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అనంతర ం అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు .సాయం త్రం భజన నిర్వహించారు.

వీఆర్వో రంగస్వామి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి

మంత్రాలయం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; వీఆర్వో రంగస్వామి గ్రూప్-2 ఉద్యోగం సాధించడం మా రెవెన్యూ సిబ్బంది అందరికీ గర్వకారణమని, మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రంగస్వామికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఒక సామాన్య, మధ్య తరగతి కుటుంబంలో జన్మించి వీఆర్వోగా విధులు నిర్వహిస్తూ ఎంతో ఉన్నతమైన గ్రూప్-2 ఉద్యోగం సాధించడం స్ఫూర్తిదాయకమన్నారు. రంగస్వామి ఎక్కడ విధులు నిర్వహించినా నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రాఘవేంద్ర, ఈడీటీ గురురాజరావు, ఆర్ఐ జనార్ధన్‌రావు, మండల సర్వేయర్ అశోక్, వీఆర్వోలు భీమన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నందవరం చౌడేశ్వరి అమ్మవారికి పల్లకిసేవ

బనగానపల్లె ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి కి శుక్రవారం సందర్భంగా పల్లకి సేవ నిర్వహించారు. శుక్రవారం ప్రాతః కాలం నుండి అర్చకులు అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. విశేష దీపాల అలంకరణలు కుంకుమార్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించి నట్లు అర్చకులు తెలిపారు. సాయంకాలము అమ్మవారి పల్లకిని వైభవంగా ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీల అవస్థలు

: సిడిపిఓకు కౌన్సిలర్ లలితమ్మ వినతి

ఆదోని ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : పట్టణంలోని 35వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితిపై స్థానిక కౌన్సిలర్ వెళ్లాల లలితమ్మ స్పందించారు. శుక్రవారం ఆమె ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ మేడంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇరుకైన గదులు ప్రస్తుతం వార్డులో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, అవి చాలా ఇరుకుగా ఉండటం వల్ల పిల్లలు కూర్చోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని ఆమె వివరించారు. వసతుల కొరత: గాలి, వెలుతురు సరిగ్గా లేకపోవడం వల్ల చిన్న పిల్లలు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా పరమైన ఇబ్బందులు: పాత భవనాల వల్ల వర్షాకాలంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

కౌన్సిలర్ డిమాండ్: వార్డులోని గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ అంగన్‌వాడీ కేంద్రాలను విశాలమైన మరియు సౌకర్యవంతమైన భవనాల్లోకి మార్చాలని లలితమ్మ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సిడిపిఓ గారు, త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాను, త్వరలోనే మన వార్డు పిల్లలకు మెరుగైన వసతులు కల్పించేలా కృషి చేస్తాను.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.. భావితరాన్ని కాపాడుకుందాం

- ఎస్ఐలు శామీర్‌బాషా, గోపాల్‌రావు

ఆదోనిటౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త; బాల్యవివాహాలను నిర్మూలించి, భావితరాన్ని కాపాడుకుందామని ఎస్ఐలు శామీర్‌బాషా, గోపాల్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం డీఎస్పీ హేమలత, వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర ఆదేశాల మేరకు 1వ వార్డు వాల్మీకి నగర్‌లో కౌన్సిలర్ పార్వతీ ఆధ్వర్యంలో వార్డు ప్రజలతో సమావేశమై మాట్లాడారు. బాల్యవివాహాలు జరపడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వయస్సులోనే ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వల్ల వారికి పుట్టే పిల్లలు జన్యులోపంతో పుట్టడమేకాకుండా తల్లికి సైతం చాలా వరకు పురిటి సమయంలో ప్రాణహాని కలుగుతుందని నిపుణులు తెలుపుతున్నారన్నారు. కాబట్టి అమ్మాయి మేజర్ అయ్యేంతవరకు ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని, వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అనవసరమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వార్డులో ఎవరు చేసినా వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. అనవసరమైన ఫోన్‌లు చేసి, ఎవరైనా ఓటీపీలు చెప్పమంటే నమ్మకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపాల్‌నాయక్, మహిళా సంరక్షక కార్యదర్శులు హైమావతి, లలిత, జోష్ణ, గాయత్రి, టీడీపీ వార్డు ఇన్‌చార్జి వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్లు, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో ఆర్‌జేసీ పూజలు

మహానంది, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః మహానంది పుణ్యక్షేత్రంలో దేవాదాయశాఖ రాయలసీమ జోన్2 ఆర్‌జేసి అజాద్ పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు శాంతరామ్ బట్, హనుమంత శర్మలు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణమండపంలో వేదాశీర్వచనం మధ్య ఈవో కండువా కప్పి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఏఈవో మధు, దేవాదాయశాఖ అధికారులు ఉన్నారు.